తొర్రూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

కార్యకర్తలకు అండగా ఉంటా...

మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 5 : ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాస్, శంకర్, తూర్పాటి సంగీతా రవి, కర్నె జ్యోతీనాగరాజు, నాయకులు సోమేశ్వర్‌రావు, కుర్ర శ్రీనివాస్, బిందు శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, అంకూస్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందజేస్తున్న అధికారులు

కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : గీత కార్మికులకు రెండో విడుత కాటమయ్య రక్షణ కవచాలను మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి అందజేశారు. కార్యక్రమంలో గీత కార్మికుల జిల్లా కో ఆర్డినేటర్ గౌని వెంకన్న, నర్సింహులపేట మండల అధ్యక్షుడు రా మన్న, టౌన్ కన్వీనర్ మండ విక్రమ్, సొసైటీ అధ్యక్షుడు జంపయ్య పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నూతన భవనం నిర్మించాలని వినతి

కురవి, నవంబర్ 5 : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ (గర్ల్స్)కు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవి మండల కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ అద్దె భవనంలో ఉందని, అది కూడా కూలిపోయే స్థితిలో ఉందన్నారు. లోపల పెచ్చులూడి పిల్లల మీద పడుతున్నాయన్నారు. తక్షణమే ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌ను నూతనంగా నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకపోతే విద్యార్థులతో కలిసి కలెక్టరేట్, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, వైష్ణవి, మానస, పావని, మౌనిక, సంధ్య పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

పెద్దవంగర, నవంబర్ 5 : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్నివిధాలా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. సన్న రకం, దొడ్డురకం కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ తదితర వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ సూచన మేరకు కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 226 కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని రైతులు కలెక్టర్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో డీఆర్డీవో మధుసూదన్‌రాజ్, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, ఎంపీడీవో వేణుమాధవ్, తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి, ఏఈవోలు రాజు, యశస్విని, పీఏసీఎస్ సీఈవో మురళి పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : దంతాలపల్లి, పెద్దముప్పారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తనిఖీ చేశారు. సిద్ధంగా ఉన్న ధాన్యానికి వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఏవో వాహిని, ఆర్ఐ నజీముద్దీన్, ఏఈవోలు దీక్షిత్‌కుమార్, శిరీష, పీఏసీఎస్ సీవో వెంకన్న పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. మండలంలోని చిల్లంచర్ల, రాంపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.

పెద్దవంగర: ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

రసీదు లేకుండా విత్తనాలు అమ్మొద్దు

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

కురవి(సీరోలు), నవంబర్ 5 : కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం ఆమె సీరోలు మండలంలోని సీరోలు, మన్నెగూడెం, చింతపల్లి గ్రామాల్లోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రసీదు లేనిదే రైతులకు ఎలాంటి విత్తనాలు, ఎరువులు అమ్మొద్దన్నారు. మన్నెగూడెం, కాంపల్లిలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల ప్రదేశాలను సందర్శించారు. ఈ సంవత్సరం సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 రాయితీ ఇస్తామనడంతో 90శాతం మంది సన్నాలు వేసిన ట్లు తెలిపారు. ఏఈవో కూపన్ ఇచ్చిన తర్వాతనే కొనుగోలు చేయాలని, ఎప్పటికప్పుడు కాంటాలు వేసి లారీల్లో ధాన్యాన్ని తరలించాలన్నారు. రిపోర్టులను ఉన్నతాధికారులకు పంపాలన్నారు. అనంతరం సీరోలులో పంటలను పరిశీలించారు. పత్తి, మిర్చితోపాటు వరి పంట క్షేత్రాలను సందర్శించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీరోలు మండల వ్యవసాయాధికారిణి చాయారాజ్, సీఈవో లు సతీశ్, శ్రీమాన్ పాల్గొన్నారు.

కురవి: సీరోలు మండల కేంద్రంలో పంటలను పరిశీలిస్తున్న డీఏవో

నిబంధనలు పాటించాలి

డోర్నకల్ : ఎరువులు, పురుగు మందుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జిల్లా వ్యవసా య అధికారిణి విజయ నిర్మల సూచించా రు. మంగళవారం సీరోలు మండలం మన్నె గూడెం గ్రామంలో పురుగు మందులు, ఎరువులు దుకాణాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. అనంతరం మన్నెగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీరోలు ఏవో చాయారాజ్ , సీఈవో సతీశ్ పాల్గొన్నారు.

మేల్కొకపోతే ఎరుకులకు నష్టం

కురవి, నవంబర్ 5 : ఎరుకుల కులస్తులు స్పందించకపోతే ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో తీవ్ర నష్టం వాటిల్లుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఎరుకల సంఘం సామాజిక వర్గాలకు చెందిన అందరూ ప్రభుత్వం చేపట్టనున్న కులగణన సర్వే పత్రంలో ఎస్టీ బ్రాకెట్లో ఎరుకల అని న మోదు చేయించుకోవాలన్నారు. అందరూ తప్పకుండా సర్వే పత్రంలో ఎస్టీ బ్రాకెట్లో ఎరుకలని నమోదు చేయించుకుంటే జనాభాలో ఎరుకుల కులం లెక్కలు తేలుతాయని, తప్పకుండా అందరూ దీనిని పాటించిపాటించాలని కోరారు.

పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

దంతాలపల్లి, నవంబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వే కోసం ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం పూట మూసివేయడం సరికాదని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సర్వే విధులను అప్పగించి పాఠశాలలను మధ్యాహ్నం పూట మూసివేయడం వల్ల బడుగు బలహీన, పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

నెల్లికుదురు : నర్సింహులగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి కురవి మండల కేంద్రానికి రఘు మానవత్వాన్ని చాటుకున్నారు. వనగండ్ల గుట్టస్వామి-విజయ దంపతులు దివ్యాంగులు కాగా, వారి పరిస్థితిని రఘు సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. స్పందించిన రఘు స్నేహితురాలు ప్రశాంతి సహకారంతో ఆ దంపతులకు మంగళవారం వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సంతోశ్, బండారి కార్తీక్, ఏర్పుల హరీశ్, నరేశ్, నిరంజన్ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న రఘు

రాష్ట్రస్థాయి క్రికెట్‌కు మానుకోట విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఏ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌కు మానుకోట విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అజయ్ సారథి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి మన్నెం ప్రణయ్, మహమ్మద్ రకీబ్, కిన్నెర శశిధర్ ఎంపిక కాగా, వారికి మానుకోట జట్టు కోచ్ మెతుకుకుమార్, సహాయ కోచ్ తోట వినయ్‌కుమార్, సంతోష్ అభినందనలు తెలిపారు.

13న పట్టుబడిన వాహనాల వేలం

మహబూబాబాద్ రూరల్ : గుడుంబా, నల్లబెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 13న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మానుకోట డివిజన్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వాహన ధరలో 50శాతం డీడీ తీసి వేలంలో పాల్గొనాలన్నారు. వాహనాలు ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నాయని, ఒక రోజు ముందుగా వచ్చి వాహనాలు చూసుకొని వేలంలో పాల్గొనాలని, మరింత సమాచాం కోసం ఎక్సైజ్ డివిజన్ ఆఫీస్‌లో సంప్రదించాలన్నారు.

మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5 : జిల్లాలోని మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రానైట్ క్వారీల నుంచి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా మైనింగ్ అధికారులు గండికొడుతున్నారని, యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లాలో 100 కంకర మిల్లులు నడుస్తున్నాయని, వాటికి ఎలాంటి అనుమతి లేకున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. వివిధ మండలాల్లో అనుమతి లేకుండా మట్టి వ్యాపారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5 : సర్వీస్ చార్జిల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్న పట్టణంలోని వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌ను వెంటనే సీజ్ చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మురళీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, వెంటనే హాస్పిటల్‌పై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్, హతీరాం, వెంకన్న పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కురవి : మండల కేంద్రంలోని రైతువేదికలో ఈ నెల 7న విద్యుత్ వినియోగదారుల లోకల్‌కోర్టు ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ రమేశ్ తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం, వోల్టేజీ హెచ్చు తగ్గులు, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసులు మంజూరు చేయడం వంటి సమస్యలపై వినియోగదారులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యా హ్నం ఒంటిగంట వరకు స్వీకరిస్తారని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు చెకుముకి టాలెంట్ టెస్టు

ఇనుగుర్తి : ఈ నెల 6న మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న చెకుముకి టాలెంట్ టెస్టులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈవో రూపారాణి కోరారు. చెకుముకి టాలెంట్ టెస్టు కరపత్రాలను మంగళవారం ఆమె పాఠశాలలో ఆవిష్కరించి మాట్లాడారు. 8,9,10 వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని, ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత, చిన్నాల కట్టయ్య, గంజి వీరేందర్‌రెడ్డి, చంద్రమోహన్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు, నవంబర్ 5 : ఈ నెల 7 నుంచి విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహించనున్నట్లు ఎంఈవో జే రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లా స్థాయిలో చెకుముకి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, సునీత, శ్రీధర్, శరత్‌బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

కేసముద్రం : కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి 8 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ రాజేందర్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, సత్యనారాయణ, సదయ్య, సురేశ్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

కేసముద్రం : పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కేసముద్రం విలేజ్ చైతన్యనగర్ కాలనీలో మంగళవారం జరిగింది. ఎస్సై మురళీధర్‌రాజ్ కథనం ప్రకారం.. చైతన్యనగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ(63) కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. తీవ్ర మనోవేదనకు గురైన ఆమె ఈ నెల 4న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగగా, కుటుంబ సభ్యులు గమనించి మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. కొడుకు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాటం..

తొర్రూరు : బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని, అమరుల త్యాగాల స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన తొర్రూరులో మాస్ లైన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో పెరిగిపోతున్న పేదరికం, నిరుద్యోగం సమస్యలను బీజేపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, వీరన్న, యాకయ్య, వెంకన్న, కేశవులు, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు అవగాహన

మరిపెడ, నవంబర్ 5 : మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం దినచర్యలకు సంబంధించిన రికార్డులను పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్ ఆశ వర్కర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, జనన, మరణ వివరాలను రోజువారీగా నమో దు చేయాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి నెలవారీగా మం దులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వామి, సిరి, సాయిక్ష, అఖిల, ఝాన్సీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నాణ్యత పాటించేలా చూడాలి

దంతాలపల్లి, నవంబర్ 5: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులు నాణ్యత పాటించేలా అధికారులు, కేంద్రం నిర్వాహకులు అవగాహన కల్పించాలని తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వాహిని, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, పీఏసీఎస్ సీఈవో వెంకన్న, ఏఈవో దీక్షిత్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **ROOPUREDDY JAYAPAL, S/o ROOPUREDDY MALLA REDDY** (Old Name), R/o H.No: 11-23-2342/4/1, Kalyani Nagar, Deshaipet Road, Warangal. I changed my name as **RUPIREDDY JAYAPAL,** S/o, **RUPIREDDY MALLAREDDY** (New name).

NTW-447

CHANGE OF NAME

★I , **BUSHRA** (New Name), Previously called **BUSHRA MEER YAKUB** (Old Name) R/o H.No. 11-23-1359/A, L.B. Nagar, Warangal Mandal, Warangal District-506002. TG, India Solemnly declare.

NTW-17347

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

గార్ల, నవంబర్ 5 : విద్యార్థులు ఇష్టంతో చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదివితేనే ఆసక్తి ఉన్నరంగంలో స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మహమ్మద్ ఫయాజ్, ఉపాధ్యాయులు మాలోత్ శివనాయక్, మోకాళ్ల రామచంద్రు రమేశ్, కవిత, శ్రీను, వెంకటరమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

నెల్లికుదురు : విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో బోధన అందించాలని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు. బ్రాహ్మణకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన బోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఏజెన్సీని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించాలి

నెల్లికుదురు : సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు మంగళవారం ఆయన మండల కేంద్రంలో సామగ్రిని అందజేసి మాట్లాడారు. సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించి ఇచ్చిన ఫార్మెట్‌లో పొందుపర్చాలన్నారు. ఎలాంటి సందేహాలున్నా సూపర్‌వైజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీ కారోబార్ రవి, సిబ్బంది రాము, ఎన్యుమరేటర్లు బీ లక్ష్మణ్, విజయలక్ష్మి, ఉపేందర్, సంధ్య, భాస్కర్‌రావు, బీ కవిత, జే కవిత పాల్గొన్నారు.

రాజ్యాంగ విరుద్ధంగా పాలన

గూడూరు : కేంద్ర ప్రభుత్వ పాలన రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో పార్టీ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సెమినార్ వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. కేంద్రం కార్పొరేటర్ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్నదని, ప్రజల మౌళిక అవసరాలు, విద్య, వైద్యాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఈ అంశంపై రాజకీయ సెమినార్ నిర్వహిస్తున్నామని, విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, రామయ్య, సత్తయ్య, బుచ్చిరామయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నేటి నుంచి కుల గణన సర్వే

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలో నేటి నుంచి సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల గణన కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలో మొత్తం 2,45,953 కుటుంబాల్లో సర్వే చేస్తామని, ఇందుకోసం 1,884 మందిని ఎన్యుమరేటర్లను, 186 మంది సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరందరికీ జిల్లాలో రెండు దఫాలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, 6 నుంచి 8 వరకు కుటుంబాల సర్వే, 9 నుంచి ఈ నెల చివరకు ఇంటింటికీ తిరిగి సమగ్రంగా సర్వే చేయడం జరుగుతుందన్నారు.

ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5 : పంట మార్పిడి విధానం ద్వారా ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని రాష్ట్ర ఉద్యాన సంచాలకుడు యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఉద్యాన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా టన్ను ఆయిల్‌పామ్ గెలకు రూ.19,144లకు పెంచినట్లు తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ పంట సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యావన శాఖ అధికారి మరియన్న, మండల స్థాయి పాల్గొన్నారు.

1,210.5 కిలోల గంజాయి దహనం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5 : జిల్లాలోని గూడూరు, మానుకోట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కొన్ని రోజులుగా పట్టుబడిన గంజాయిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దహనం చేశారని ఎక్సైజ్ అధికారి కిరణ్ పేర్కొన్నారు. మానుకోట పరిధిలోని 32 కేసుల్లో పట్టుకున్న 1149.8ఎండు గంజాయి, గూడూరు పరిధిలోని 2 కేసుల్లో 60.7కిలోల ఎండు గంజాయిని దహనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, బిక్షపతి, ఎస్సైలు రవి కుమార్ పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా నూతన కమిటీ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వేలాద్రి, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రాజేశ్‌రెడ్డి వ్యవహరించగా, ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ రఫీ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వేల్పుల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ బానోత్ జగదీశ్వర్, సురేశ్, కృష్ణవేణి, సెక్రటరీగా కొప్పు ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా సదానందం, తిరుపతిరెడ్డి, ప్రియదర్శిని, కోశాధికారిగా రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోమ్లా, పబ్లిక్ సెక్రటరీగా రాజేంద్ర ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీగా గణేశ్, కల్చరల్ సెక్రటరీగా సంజీవ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వీరన్న, శ్రీనివాస్, పాషా, జ్యోత్స్నలను ఎన్నిక చేశారు. అనంతరం ఎన్నికైన వారికి ఎన్నికల నిర్వాహకులు నియామక పత్రం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో జోడెనాగుల ప్రతిష్ఠ

గార్ల, నవంబర్ 5 : మండల కేంద్రంలోని భవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో పగడాల నరసింహరావు, రాజేశ్వరీ దంపతులు తమ సొంత ఖర్చులతో జోడె నాగుల విగ్రహ ప్రతిష్ఠను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రాలతో ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ.. కార్తీక మాసంలో నాగ ప్రతిమకు అభిషేక పూజ చేయడం వల్ల సర్పదోషాలతోపాటు సర్వదోషాలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో పగడాల వెంకటమురళి, లక్ష్మీదుర్గసాయిప్రియ, కాసర్ల పద్మ, రాంప్రసాద్ పాల్గొన్నారు. అలాగే నాగుల చవితి వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహిళలు పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

జోడె నాగుల విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న భక్తులు

అడవి పంది దాడిలో ఇద్దరికి గాయాలు

గంగారం : అడవి పంది దాడిలో ఇద్దరికి గాయాలైన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. మండలంలోని వెంకమ్మ గుంపునకు చెందిన పెనక రామయ్య, సమ్మక్క దంపతులు పని నిమిత్తం కొత్తగూడకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో పోలారం తిర్మగలగండి గ్రామాల మధ్య రోడ్డు సమీపంలో నుంచి వచ్చిన అడవి పంది బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. అటుగా వస్తున్న ప్రయాణికులు గమనించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య సెంటర్‌కు తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

గిరిజన ఉపాధ్యాయులను మినహాయించొద్దు

బయ్యారం: సమగ్ర కుల గణన కార్యక్రమంలో స్థానిక గిరిజన ఉపాధ్యాయులను మినహాయించడం సరికాదని టీఎస్ యూటీఎఫ్ మండల కార్యదర్శి గంగావత్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ... కుల గణన విధుల కేటాయింపులో అధికారులు అలసత్వం వహించారని విమర్శించారు . స్థానికంగా పనిచేసే ఐటీడీఏ ఉపాధ్యాయులకు కేటాయించకుండా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి, బోధనేతర సిబ్బందికి విధులు కేటాయించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఆర్‌వీ ప్రసాద్‌రావు, బాలూనాయక్, భద్రూనాయక్, వెంకట్ లాల్ పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్‌ను విజయవంతం చేయాలి

నర్సింహులపేట : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును విజయవంతం చేయాలని ఎంఈవో రామ్మోహన్‌రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 7న పాఠశాల స్థాయిలో, 21న మండల, 28న జిల్లాస్థాయిలో టెస్టులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు మ హిపాల్ రెడ్డి, నగేశ్, సంజీవ, శశికుమార్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి, నవంబర్ 5: చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా ఈ నెల 7న విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సింగారపు యాకయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సైన్స్ సంబురాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం వేణుమాధవ్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.